పత్రికాప్రకటన　　　　　　　　　　　　　　　　　　　　　　కాకినాడ, 22.9.2018

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గొడన్లను సిద్దం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున పౌరసరఫరాల సంస్థ, ఎఫ్‌సిఐల అధికారులను కోరారు.

శనివారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జాయింట్ కలెక్టర్ మల్లికార్జున పౌరసరఫరాల సంస్థ, ఎఫ్‌సిఐ, మిల్లర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఖరీఫ్ ధాన్యం సేకరణ అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఖరీఫ్ మార్కెటింగ్ సీజనలో సుమారు 8.65 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లకు రానుందని ఈ ధాన్యం నిల్వచేసేందుకు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, భారత ఆహార సంస్థలు తగినంత గొడౌన్‌ల సామర్థ్యాన్ని గుర్తించి సిద్దం చేసుకోవాలని, వాటిని బ్యాంకు గ్యారంటీ సమర్పించిన సమీప రైస్ మిల్లులకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇందులో 4 లక్షల టన్నుల గొడౌన్ సామర్థ్యాన్ని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ గుర్తిస్తుండగా, ముందుగా సూచించినా ఎఫ్‌సిఐ ఈ దిశగా సమాయత్తం కాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో కస్టమ్ మిల్లింగ్ సక్రమంగా నిర్వహించని మిల్లులకు ఈ సంవత్సరం కోత విధించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ హాస్టళ్లకు ఫోర్టి ఫైట్ న్యూట్రిషన్ కెర్నల్స్ కలిపిన బియ్యాన్ని సరఫరా చేయనున్నామని, ఈ పౌష్టిక బియ్యాన్ని గొడౌన్లలోను, మండల స్టాక్ పాయింట్లలోను ప్రత్యేకంగా నిల్వచేయాలని సూచించారు. జిల్లాలో ఈ సీజనలులో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పని సరిగా శిక్షణ పొందిన టెక్నికల్ పర్సన్ ఒకరు తప్పని సరిగా ఉండాలని, కొనుగోలు ఏజెన్సీలు అన్నీ టాబ్‌ల సహాయంతో కళ్లాల్లోనే కొనుగోలు జరిపేందుకు తగిన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈనెల పౌరసరఫరాల పంపిణీలో జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం పట్ల అధికారులను, డీలర్లను అభినందిస్తూ, ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని కోరారు. ప్రజాసాధికార సర్వేలో ఇంకా నమోదు పొందని కార్డుదారులందరిని నమోదు చేసేందుకు డీలర్లు, విఆర్‌ఓలు సమన్వయంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. ఆర్టిజిఎస్ సంతృప్తి సర్వేలో ప్రజల నుండి వ్యక్తమైన అసంతృప్తి అంశాలపై ప్రత్యేక సవరణాత్మక చర్యలు చేపట్టాలని సూచించారు. బయోమెట్రిక్ వైఫల్యాలను పూర్తిగా నివారించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఎస్‌ఓ పి.ప్రసాదరావు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజరు ఈ.ఎన్.జయరాములు, మిల్లర్ల సంఘం అధ్యక్షులు అంబటి రామకృష్ణారెడ్డి, ఎఫ్‌సిఐ అధికారులు, ఎఎస్‌ఓలు, ఎంఎస్‌ఓలు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)